క్లుప్తంగా

గిరిజన సంఘాల పోరాటాలతోనే బెయిల్

ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు దశరథ్‌నాయక్

కడ్తాల్: బీఆర్ఎస్, గిరిజన సంఘాల పోరాటాలతోనే లగచర్ల రైతులకు బెయిల్ మంజూరైనట్లు లంబాడ హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు జర్పుల దశరథ్‌నాయక్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వికారాబాద్ జిల్లా లగచర్ల గ్రామంలో గత నెల అధికారులపై దాడి చేశారన్న అభియోగాలపై అరెస్టయి, జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో పాటు, 24 మంది రైతులకు నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన పట్ల రైతులతో పాటు, అన్ని వర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం తప్పదని ఆయన జోస్యం చెప్పారు.

బీజేపీ బూత్ కమిటీల ఎన్నిక

ఆమనగల్లు: మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డిపల్లి, 196వ బూత్ కమిటీ అధ్యక్షుడిగా పాపయ్య, యూత్‌అధ్యక్షుడిగా వీరేశ్‌లను ఎన్నుకున్నారు. జంగారెడ్డిపల్లి గ్రామంలో గురువారం నిర్వహించిన సమావేశంలో కౌన్సిలర్లు లక్ష్మణ్, కృష్ణయాదవ్‌ల ఆధ్వర్యంలో నూతన కమిటీలను నియమించారు. అనంతరం నూతన కమిటీ సభ్యులను వారు ఘనంగా సత్కరించారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ



వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న అభయ ఫౌండేషన్ సభ్యులు

ఆమనగల్లు: ఆమనగల్లు మండల పరిధిలోని చింతలపల్లి, మంగళపల్లి, సంకటోనిపల్లి గ్రామాల్లో హైదరాబాద్‌కు చెందిన అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ సభ్యులు వృద్ధులకు దుప్పట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అభయ ఫౌండేషన్ సభ్యులు మల్లికార్జున్, శ్రీనివాస్, రంజాన్, స్థానిక నాయకులు సంజీవ్‌కుమార్, రవి, భగవాన్‌రెడ్డి, రూపం వెంకట్‌రెడ్డి, నాగభూషణం, అశోక్ పాల్గొన్నారు.

అక్రమ కేసులతో కక్ష సాధింపు

బీఆర్ఎస్ నేత భరత్‌రెడ్డి



భరత్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులతో కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుదని బీఆర్ఎస్ నాయకుడు, స్థానిక మండల ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షుడు ఏనుగు భరత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఈ–కార్ రేసింగ్‌తో ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఇమేజ్ పెంచిన మాజీ మంత్రి కేటీఆర్‌పై అక్రమ కేసులు పెట్టాడాన్ని తీవ్రంగా ఆయన ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, అక్రమాలను బట్టబయలు చేస్తూ పోరాటం చేస్తున్నందుకే కేటీఆర్‌పై రేవంత్ సర్కార్ కక్ష కట్టిందన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, అబద్ధపు ప్రచారాలు చేసినా ప్రజా కోర్టులో రేవంత్ సర్కార్‌కు ప్రజలు బుద్ధిచెప్పడం ఖాయమన్నారు. మాజీ మంత్రి కేటీఆర్‌పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

ఉపాధి అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి



మంచాలలో అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ లాలయ్య తదితరులు

మంచాల: యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా విద్య, ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంచాల ఎస్ఐ లాలయ్య పేర్కొన్నారు. గురువారం మంచాల మండల కేంద్రంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రధానంగా యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడి బంగారు భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా షీటీంను ఏర్పాటు చేసిందన్నారు. బాలికలు, యువతులు, మహిళలు ఎక్కడ భయాందోళనకు గురిచేసినా, ఇబ్బందికరంగా వ్యవహరించినా 100కు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం అధికారులు అశ్వినిరాధా, విజయ అభిషేక్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌పై చిన్న చూపు తగదు



ఆమనగల్లు: అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



మాడ్గుల: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

- అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనలు
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేంద్రహోంశాఖ మంత్రి దిష్టిబొమ్మ దహనాలు

ఆమనగల్లు: భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్, అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, పట్టణ అధ్యక్షుడు వస్పుల మానయ్య డిమాండ్ చేశారు. అంబేడ్కర్‌ను అవమానించేలా మాట్లాడిన అమిత్‌షా వ్యాఖ్యలకు నిరసనగా ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అనిత విజయ్, ఖాదర్, ఖరీం, కృష్ణనాయక్, ఫరీద్, బాబా, జగ్‌రాం, మహేశ్, శ్రీను, నర్సింహా పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: అంబేడ్కర్‌ను తక్కువ చేసి మాట్లాడడం కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు తగదని, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రాజ్యసభలో కేంద్ర హోంమంత్రి అంబేడ్కర్‌ను చిన్న చూపు చూసేలా మాట్లాడినందుకు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బోసు రవి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యాటగీత, వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, గిరిజన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బీచ్యానాయక్, బీక్యానాయక్, జహంగీర్‌అలీ, షాబుద్దీన్, యాదయ్య, అశోక్, ముత్తి కృష్ణ, ఇమ్రాన్, శ్రీను, హీరాసింగ్, రాజేందర్‌గౌడ్, అజ్గర్‌అలీ, శ్రీకాంత్‌రెడ్డి, భానుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మాడ్గులలో..

మాడ్గుల: కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తు యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు దళపతి గౌడ్ మాడ్గుల మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం దళపతి గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహ్మద్ బాబా, ధర్మ, శేఖర్, రాకేష్, శ్రీకాంత్, శివ, పాషా, తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: అమిత్‌షా దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



మంచాల: దిష్టిబొమ్మ దహనం చేస్తున్న అంబేడ్కర్ సంఘం నాయకులు

హైటెన్షన్ లైన్ అలైన్‌మెంట్ మార్చాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న బాధిత రైతులు

కడ్తాల్: మండల కేంద్రానికి సమీపంలో 765కేవీ హెటెన్షన్ ట్రాన్స్‌మిషన్ లైన్ పోల్ సర్వే మార్కింగ్‌ను నిలిపివేయాలని, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం గూడూరు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బాధిత రైతులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు సమస్యను ఎమ్మెల్యేకు వివరించారు. బీదర్ పవర్ గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ అథారిటీ ద్వారా బళ్లారి నుంచి జిల్లాలోని మీర్ఖాన్‌పేట్ వరకూ, హైటెన్షన్ లైన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో కడ్తాల్ మండల రెవెన్యూ పరిధిలోని మండల కేంద్రానికి సమీపంలో అలైన్‌మెంట్ మార్కింగ్ చేశారని, ఇక్కడ చాల మంది సన్న, చిన్నకారు రైతులందరూ తాతల తండ్రుల కాలం నుంచి ఎకరం, అరఎకర పొలాలను సాగు చేసుకుంటున్నట్లు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఇప్పటికే నాలుగు హైటెన్షన్‌లైన్లు తేవడంతో తాము తీవ్రంగా నష్టపోయామన్నారు. కొత్తగా మరో లైన్ తీసుకొస్తే తాము రోడ్డున పడతామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో స్థానిక రైతుల బాధను అర్థం చేసుకుని 765కేవీ హెటెన్షన్ ట్రాన్స్‌మిషన్ లైన్ పోల్ సర్వే మార్కింగ్‌ను నిలిపివేయించాలని కోరారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే అన్ని రకాల పవర్‌గ్రిడ్ కార్పొరేషన్‌ల నుంచి సమాచారం సేకరించి, అలైన్‌మెంట్ మార్పునకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్‌ఎంపీపీ ఆనంద్, మాజీ ఉపసర్పంచ్ రామకృష్ణ, రైతులు, రాములు, జంగారెడ్డి, జంగయ్య, తిరుపతిరెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, పెంటారెడ్డి, పాండు, రాజేశ్, మల్లేశ్, గణేశ్, శేఖర్‌రెడ్డి, శ్రీను, అభిషేక్‌రెడ్డి, కాంటేకర్ శ్రీను పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా



అయ్యప్పస్వామి పడిపూజలో నాయకులు, భక్తులు

కడ్తాల్: ఆధ్యాత్మిక చింతనతో మానసికప్రశాంతత లభిస్తుందని డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా పేర్కొన్నారు. భక్తిభావం మానవాళి పురోగమనానికి, శాంతి స్థాపనకు దోహదపడుతుందని ఆయన అన్నారు. గురువారం మండల పరిధిలోని రావిచేడ్ గ్రామంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ, ఇరుముడి ధారణ అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వెంకటేశ్‌గుప్తా, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దశరథ్‌నాయక్ ముఖ్య అతిథులుగా హాజరై పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప మాలధారణ స్వాములు భక్తిగీతాలు ఆలపించి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో గిరి జన సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు హన్మానాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ గోపాల్, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్‌యాదవ్, వెంకటేశ్, జోగువీరయ్య, పవన్, మల్లేశ్, బాలకృష్ణ, శ్రీశైలం, నరేందర్‌రెడ్డి, శివ, జహంగీర్, అశోక్, జైపాల్‌రెడ్డి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక, కర్షక, హక్కుల కోసం పోరాటం

22న ఆమనగల్లు ఏరియా సీపీఎం మహాసభ



మాట్లాడుతున్న సీపీఎం నాయకులు వెంకటయ్య

ఆమనగల్లు: కార్మిక, కర్షక, హక్కుల కోసం సీపీఎం పోరాటం చేస్తుందని ఏరియా కన్వీనర్ కానుగుల వెంకటయ్య పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలో ఈ నెల 22న ఆమనగల్లు ఏరియా సీపీఎం మొదటి మహాసభ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటయ్య మాట్లాడారు. కార్మిక, కర్షక, పేదల కోసం సీపీఎం నిరంతరం పోరాడుతుందన్నారు. 22న నిర్వహించనున్న సీపీఎం ఏరియా మహాసభలో జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. మహాసభలకు ఆమనగల్లు, కడ్తాల్, తలకొండపల్లి మండలాల పరిధిలోని సీపీఎం నాయకులు, కార్యకర్తలు సానుభూతి పరులు, కార్మికులు, కర్షకులు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కురుమయ్య, శివశంకర్, చెన్నయ్య, పోచయ్య, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు సీపీఎం మండల మహాసభ

యాచారం: సీపీఎం మండల మహాసభ శుక్రవారం మండల కేంద్రంలో జరుగుతుందని ఆ పార్టీ మండల కమిటీ సభ్యుడు చందునాయక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల వరకు అన్ని గ్రామాల కార్యదర్శులు, పార్టీ నేతలు హాజరు కావాలని ఆయన కోరారు.

బకాయిలు విడుదల చేయాలని వినతి



ఆకునూరి మురళికి వినతి పత్రం అందజేస్తున్న గెజిటెడ్ హెచ్ఎంల అసోసియేషన్

మంచాల: మధ్యాహ్న భోజన పథకం బకాయిలు విడుదల చేయాలని విద్య శాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళికి వినతి పత్రం అందజేశారు. గురువారం మంచాల మండలంలోని ఆరుట్ల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత బాలుర పాఠశాల సందర్శనకు వచ్చిన రాష్ట్ర విద్య శాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. అక్కడే ఉన్న మధ్యహ్న భోజన కార్మికురాలు స్వాతి చైర్మన్‌తో తన గోడు వెల్లబోసుకుంది. గత 10నెలలుగా బిల్లులు, ఐదునెలల వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. మార్కెట్‌లో గుడ్డు ధర చెల్లించక పోవడంతో అప్పులు చేసి విద్యార్థులకు వండి పెడుతున్నామని వాపోయారు. మార్కెట్‌లో పెరిగిన నిత్య అవసర సరుకుల ధరలకు అనుగుణంగా మెనూ రేట్లు ఇవ్వక పోవడంతో తాము అప్పులు చేసి వడ్డిస్తున్నామన్నారు. సకాలంలో బిల్లులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన చైర్మన్ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

గెజిటెడ్ హెచ్ఎంల సంఘం వినతి

రాష్ట్రంలో విద్య వ్యవస్థను మరింత పటిష్టం చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మంచాల మండలంలోని ఆరుట్లలో ఆకునూరి మురళికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజగంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, కోశాధికారి తుకారాం తదితరులు పాల్గొన్నారు.

పోరాటాలు ఉధృతం చేస్తాం

- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదయ్య
- మున్సిపల్ కార్యదర్శిగా కిషన్

తుర్కయంజాల్: రానున్న రోజుల్లో సీపీఎం మరిన్ని ప్రజా పోరాటాలు, ఉద్యమాలు ఉధృతంగా చేపట్టనుందని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు పగడాల యాదయ్య తెలిపారు. గురువారం పురపాలక సంఘం పరిధి రాగన్నగూడలోని అరుణ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన ప్రథమ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాసభలకు కె అరుణ్ కుమార్, కె. శారద అధ్యక్షులుగా వ్యవహరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్, కార్యదర్శి వర్గ సభ్యుడు బి. సామేల్, డి. జగదీశ్‌లు అబ్జర్వర్లుగా వ్యవహరించారు. అనంతరం మున్సిపల్ కన్వీనర్ డి. కిషన్ గడిచిన మూడేళ్లలో ఉద్యమ నిర్మాణ కర్తవ్యాలను, కార్యక్రమాలను మహాసభ ఎదుట ఉంచారు. శాఖల వారీగా చర్చించిన సభ్యులు కార్యదర్శి నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు.

కార్యదర్శిగా డి కిషన్ నియామకం

మహాసభ 9 మందితో కూడిన నూతన కమిటీని ఎన్నుకుంది. మున్సిపల్ కార్యదర్శిగా డి. కిషన్, సభ్యులుగా ఎం. సత్యనారాయణ, కె. అరుణ్ కుమార్, జె. ఆశీర్వాదం, కె. వెంకట కృష్ణ, శ్రీరామమూర్తి, ఐ. భాస్కర్, కె. శారద, డి. శ్రీధర్‌లను మహాసభ ఎన్నుకుంది.



మాట్లాడుతున్న పగడాల యాదయ్య

విశ్రాంత ప్రధానోపాధ్యాయుడి చిత్రపటానికి నివాళి

కడ్తాల్: తలకొండపల్లి మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్ తండ్రి, విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు జంగయ్య మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని గురువారం సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా జంగయ్య చిత్రపటానికి లక్ష్మీనర్సింహారెడ్డితో పాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, నరేందర్‌రెడ్డి, అశోక్ ఉన్నారు.

ముందస్తు అరెస్టులు బాధాకరం



పోలీసులు అరెస్టు చేసిన మాల మహానాడు నాయకులు

మాడ్గుల: ముందస్తు అరెస్టులు బాధాకరమని మాల మహానాడు నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర మాల మహానాడు గురువారం చేపట్టిన అసెంబ్లీ ముట్టడి సందర్భంగా మాల మహానాడు నాయకులను మాడ్గుల మండలంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మాల మహానాడు ఉపాధ్యక్షుడు చెన్నకేశవులు, జంగయ్య, దశరథ్, సైదులు తదితరులు ఉన్నారు.

శ్రీనివాస్‌యాదవ్‌కు పలువురి పరామర్శ

ఆమనగల్లు: బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, తలకొండపల్లి మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్‌ను గురువారం పలువురు సినీ ప్రముఖులు పరామర్శించారు. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో సీఎల్ శ్రీనివాస్‌యాదవ్‌ను సినీ హీరో విశ్వ కార్తికేయ, దర్శకుడు అంజి శ్రీను, నిర్మాత రామాంజనేయులు తదితరులు పరామర్శించారు. ఈ సందర్భంగా జంగయ్య యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీరామ్, రాజు, యాదయ్య, చంద్రయ్య గౌడ్, తిరుపతయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే శ్రీనివాస్‌యాదవ్‌ను రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జీఎల్ఎస్‌రెడ్డి పరామర్శించారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ

ఆమనగల్లు పట్టణానికి చెందిన ఎంగలి సుశీల బుధవారం సాయంత్రం మృతి చెందింది. మృతురాలి కుటుంబాన్ని గురువారం పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పరామర్శించారు. అంతకుముందు సుశీల భౌతిక కాయంపై పూలమాలలు ఉంచి నివాళులు అర్పించారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, పీసీసీ సభ్యులు అయిల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు జగన్, మానయ్య, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు అనురాధ, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు పత్యానాయక్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే



ఆమనగల్లు: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషర్ వసంత



యాచారం: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే కొనసాగుతుంది. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీల ఆధ్వర్యంలో అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఆమనగల్లు పట్టణంలో గురువారం ఇందిరమ్మ ఇళ్ల సర్వేను మున్సిపల్ కమషనర్ వసంత పరిశీలించారు. కోనాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎంపీడీఓ కుసుమమాధురి పరిశీలించారు.

యాచారంలో…

యాచారం: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగంగా చేపట్టాలని ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని యాచారం, నందివనపర్తి, నక్కర్తమేడిపల్లి తదితర గ్రామాల్లో ఆన్‌లైన్ నమోదును ఆయన పరిశీలించారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులను గుర్తించనున్నట్లు చెప్పారు. అనంతరం ఆయా గ్రామాల్లోని ఈజీఎస్ నర్సరీలను ఆయన పరిశీలించారు. నర్సరీల్లో మొక్కల పెంపకంపై సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.



మాడ్గుల: ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో ఇందిరమ్మ కమిటీ నాయకులు

మాడ్గులలో..

మాడ్గుల: అర్హులైన వారందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తుందని సింగిల్ విండో డైరెక్టర్ కొప్పు జగన్ గౌడ్ పేర్కొన్నారు. అర్హత కలిగిన వారికి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తుందన్నారు. మండల పరిధిలోని అందుగుల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్‌తో కలిసి ఇందిరమ్మ కమిటీ నాయకులు పరిశీలించారు.

అవార్డు అందుకోవడం సంతోషకరం



అవార్డు అందుకుంటున్న కమిషనర్ అమరేందర్ రెడ్డి

తుర్కయంజాల్: చేంజ్ మేకర్స్ అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని కమిషనర్ కే. అమరేందర్ రెడ్డి తెలిపారు. న్యూ ఢిల్లీలోని హాబిటాట్ సెంటర్, ఓక్ హాల్, సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్, హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో గురువారం అవార్డు ప్రదానం చేశారు. సీఎస్ఈ డైరక్టర్ డాక్టర్ సునీత నరైన్ అవార్డు అందజేశారు. 2021 నుంచి 2024 వరకు స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ప్రదర్శన, చెత్తతో నూతన వస్తువులను తయారు చేయడం, కేంద్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా స్వచ్ఛ కార్యక్రమాలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మున్సిపాలిటీగా అవార్డుకు ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. మున్సిపాలిటీ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు పంచాయతీ కార్మికుల నిరసన

కడ్తాల్: అక్రమ అరెస్టులకు నిరసనగా గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రెండోరోజు గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పంచాయతీ కార్మికులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికసంఘం నాయకులు ఆశీర్వాదం, చెన్నయ్య, అంజయ్య, జంగమ్మ, వసంత, సుజాత, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్మికులు